# జిల్లాలో నీట్ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: అడిషనల్ కలెక్టర్ పాండు






గురువారం 11 జూన్ 2026 పేజీలు : 10

# వన దుర్గమ్మ మహిమ అపారమైంది



అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి.

అమ్మ సేవలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి..

# జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు



జనహృదయనేత నియోజకవర్గ ఇంచార్జి అధినేత మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానంలో కూతుళ్లు ప్రియాంక రెడ్డి, సౌమ్య రెడ్డి లు అమ్మ వారికీ బోనాలను సమర్పించి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు

## అజాగ్రత్తే ప్రమాదాలకు కారణం..

# అప్రమత్తతే ప్రాణాలకు రక్షణ



- ప్రమాద రహిత మెదక్ లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' మహా ఉద్యమం
- గ్రామసభ నుంచి రహదారి వరకు ప్రజల భద్రతే ప్రధాన అజెండా
- రోడ్డు ప్రమాదాల్లో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదు -- అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్
- ప్రజల భాగస్వామ్యంతోనే ప్రగతి సాధ్యం -- కలెక్టర్ ప్రతిమా సింగ్
- హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాణరక్షకాలు -- ఎస్పీ శ్రీనివాసరావు







# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోండి

– ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీపై కఠిన చర్యలు అవసరం: ఏబీవీపీ

**అందోలు జూన్ 10, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేసింది. సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలంలో ఏబీవీపీ మండల కన్వీనర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం అధికారికి బుధవారం వినతిపత్రం సమర్పించారు. జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని వారు కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను శుభ్రపరచడం, అవసరమైన చోట కొత్త మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం, తరగతి గదుల్లో బల్లలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, ఫ్యాన్లు వంటి మౌలిక వసతులను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ద్వారా మాత్రమే పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అదేవిధంగా, అనేక ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పుస్తకాలను బలవంతంగా విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చడం ఆందోళనకరమని పేర్కొన్నారు. మరోవైపు కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు, ఆటస్థలాలు, పార్కింగ్ సదుపాయాలు కూడా లేకపోయినా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఇటువంటి విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు



ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల సంక్షేమం, తల్లిదండ్రుల ప్రయోజనాల పరిరక్షణ కోసం సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఏబీవీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల కన్వీనర్ సాయికృష్ణతో పాటు సతీష్, నిఖిల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాల్సిందే!

ఇంటి స్థలాల పాలసీని, హెల్త్ కార్డును ప్రకటించాలి
ఈ నెలాఖరులో జిల్లా యూనియన్ మహాసభ
టీయూడబ్ల్యూజే(ఐజేయు) తీర్మానం



**ప్రజా జ్యోతి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా లో మిగిలిన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే–ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం నాడు సంగారెడ్డిలో యూనియన్ జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కె ఫైజల్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సిద్దన్న పాటిల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా విభాగం అధ్యక్షుడు అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు బాసిత్ అన్వర్ హుస్సేన్, యాదగిరి, భూమయ్య ఈ సమావేశానికి హాజరయ్యారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల సమస్యపై, హెల్త్ కార్డుల అంశంపై చర్చించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించాలని తీర్మానించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా హెల్త్ కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డుల జారీలో చాలా ఆలస్యం అవుతుందని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. అయినప్పటికీ తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైసల్ అహ్మద్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అనేకసార్లు విన్నవించడం జరిగిందని చెప్పారు.దీని ఫలితంగానే అనేక సవరణలు వచ్చాయని, దానివల్లనే చాలామందికి అక్రిడేషన్ కార్డులు జారీ అయ్యాయని వివరించారు. మిగిలిన వారికి కూడా ఎలాంటి కొర్రీలు వేయకుండా తక్షణమే కార్డు మంజూరు చేయాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. తమ సంఘానికి పోరాటం కొత్త కాదని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం గా టీయూడబ్ల్యూజే ఉన్నదని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నప్పటికీ జర్నలిస్టుల సంక్షేమమే తమ సంఘం ధ్యేయమని ఆయన చెప్పారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ నెలాఖరులో జిల్లా మహాసభను నిర్వహిస్తామని, జిల్లా కమిటీని ఎన్నుకుంటామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కె ఫైసల్ తెలిపారు. యూనియన్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ సూచించారు. ఇతర ముఖ్య నేతలు అక్రమ్ పటేల్, మసూద్ ఖాన్, శ్రీనాథ్, బాసిత్, హాజీ, మినాజ్, సిద్దిక్,విష్ణు వర్ధన్, అబ్దుల్ మతిన్, విల్సన్, అంజయ్య ,సంగమేశ్ వెంకటేష్ గౌడ్ సిద్ధు, రమేష్ గౌడ్, సత్తార్,తదితరులు పాల్గొన్నారు.


# సదాశివపేటలో మానవత్వం చాటుకున్న ఉల్లిగడ్డల బసవరాజ్ దంపతులు!



**ప్రజా జ్యోతి ప్రతినిధి:** సదాశివపేట స్థానిక పాత కేరి ప్రాంతానికి చెందిన నీరటి అమూర్తమ్మ కుమార్తె వివాహం ఈనెల 19వ తేదీన జరగనుంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ పేద కుటుంబానికి అండగా నిలవాలనే సత్సంకల్పంతో.. ఉల్లిగడ్డల బసవరాజ్ దంపతులు ముందుకు వచ్చారు. వివాహ మహోత్సవానికి అత్యంత ప్రధానమైన పుస్తె మరియు మెట్టెలను వారు స్వయంగా ఆ కుటుంబానికి అందజేశారు. కళ్యాణ ఘడియలు దగ్గరపడుతున్న వేళ.. తమకు ఊరటనిస్తూ ఈ కానుకను అందించిన బసవరాజ్ దంపతులకు నీరటి అమర్తమ్మ కుటుంబ సభ్యులు మరియు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విపత్కర పరిస్థితుల్లో పేదవారిని ఆదుకునే ఇలాంటి సేవా గుణం అందరికీ ఆదర్శనీయమని పట్టణ ప్రజలు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర నరసింహా గౌడ్, ఎర్ర వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# బీబీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో రక్షిత మంచినీటి ట్యాంకు లీక్

గ్రామస్తుల ఆగ్రహం, త్వరిత మరమ్మతుల కోరుకుంటున్నారు



**కల్హే ర్. 10.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని బీబీపేట్ గ్రామంలో గ్రామాభివృద్ధి కుటుంబాల కోసం నిల్వ చేసిన రక్షిత మంచినీటి ట్యాంకులో కొన్ని రంధ్రాలు ఏర్పడడంతో భారీగా నీరు వృథా అవుతోంది. బీబీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఉన్న ఈ ట్యాంకు కొన్నేళ్లుగా లీక్ చేస్తున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. అయినప్పటికీ ఇప్పటి వరకు సంబంధిత అధికారులు మరమ్మతులకు స్పందించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గ్రామ నివాసులు చెప్పారు, “వేసవికాలం లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో, ఇలాగే సంరక్షణలో నిల్వ నీరు వృథా అవుతున్న విషయం మనకు మామూలుగా అనపడదు. ఎక్కవ వర్షకాలం నామంగా వచ్చినా ఏదైనా సమయంలో ట్యాంకు బాగుచేసి ఉపయోగపడే నీటి నిల్వ ఉండాలి.” స్థానిక నాయకులు మరియు మహిళా సభ్యులు కూడా సమస్యపై ఆందోళన వ్యక్తం చేశారు. ట్యాంకులో కనపడుతున్న రంధ్రాలు పక్కవంతటా ఉన్నవి; కొన్ని రంధ్రాల ద్వారా ఆవర్తనమయ్యే స్థాయిలో నీరు పోతుందని స్థానికులు తెలిపారు.లీకేజి కారణంగా సమీపంగా నిల్వ చేయబడాల్సిన శుద్ధి నీరు తగ్గిపోతుంది; ఫలితంగా పల్లెటూర్లో తాగునీటి నిదర్శక సమస్యలు తీవ్రమవుతాయని వారు భయపడుతున్నరు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫసల్వాది గ్రామ సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్.

**రోడ్డు భద్రతపై "ఆరైవ్ అలైవ్ " సందేశంతో ప్రజలకు అవగాహన.., గమ్యస్థానానికి చేరుకోవడం ముఖ్యమే, కానీ సురక్షితంగా చేరుకోవడం మరింత ముఖ్యమైనది- డీజీపీ.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**










**ప్రజా జ్యోతి ప్రతినిధి: తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఫసల్వాడి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫసల్వాడి గ్రామ సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ, ఈ సభ వేదికగా ఈ రోజు నుంచి హెల్మెట్, సీటు బెల్ట్ ధరించనిదే గ్రామంలోని ఎవరికీ అనుమతి లేదని తీర్మానం చేసుకుంటున్నట్లు తెలిపారు. "నో హెల్మెట్ – నో ఎంట్రీ" విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో తెలంగాణ పోలీసు శాఖ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందని, ట్రాఫిక్ నిబంధనలపై తమ ఫసల్వాది గ్రామంలో అవగాహన కల్పించేందుకు "ఆరైవ్ అలైవ్ " కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా ప్రజలను రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తం చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ ఫసల్వాడి గ్రామానికి రావడం "ఆరైవ్ అలైవ్ " కార్యక్రమ ప్రాధాన్యతను తెలియజేస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో వాహనదారులు, పాదచారులు అనేకులు ప్రాణాలు కోల్పోతున్నారని, అందుకు ముఖ్య కారణం ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడమేనని అన్నారు. ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి, పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, "ఆరైవ్ అలైవ్ " అంటే మన ప్రయాణం సురక్షితంగా సాగి, గమ్యస్థానానికి క్షేమంగా చేరుకోవడం అని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. జుట్టు చెడిపోతుందనో, సీటు బెల్ట్ వేసుకుంటే అసౌకర్యంగా ఉంటుందనో భావించి అజాగ్రత్తగా వ్యవహరించవద్దని అన్నారు. కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబానికి కలిగే నష్టం తీర్చలేనిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫసల్వాడి గ్రామ సభ, "ఆరైవ్ అలైవ్ " కార్యక్రమానికి ముఖ్య అతిథి, తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్న మొబైల్ ఫోన్ కొనుగోలు చేస్తేనే, స్క్రీన్ గార్డ్ వేయిస్తామని, మొబైల్ కంటే మన ప్రాణాలు, మన ప్రయాణం ఎంతో విలువైనవని గుర్తించాలని సూచించారు. కావున మన ప్రాణరక్షణలో భాగమైన హెల్మెట్‌ను తప్పనిసరిగా కొనుగోలు చేసి వినియోగించాలని సూచించారు.కార్లలో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ మాత్రమే కాకుండా ప్రయాణికులందరూ సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపరాదని, మద్యం సేవించినట్లయితే ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను వినియోగించాలని తెలిపారు. పండుగలకు అల్లుళ్లకు కొత్త బట్టలు బహుమతిగా ఇచ్చే సంప్రదాయం తెలంగాణ ప్రజలదని, తన తరఫున ఒక సూచనగా వారి ప్రాణరక్షణకు ఉపయోగపడే హెల్మెట్‌ను బహుమతిగా ఇస్తే మరింత మంచిదని అన్నారు. రహదారులపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. "గమ్యస్థానానికి చేరుకోవడం ముఖ్యమే, కానీ సురక్షితంగా చేరుకోవడం మరింత ముఖ్యమైనది" అనే భావనతో "ఆరైవ్ అలైవ్ " సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళు_తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. యువత ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకుని ఇతరులకు కూడా చైతన్యం కల్పించాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాహారతి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎంహెచ్‌వో లలిత, ఆర్డీవో రాజేందర్, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎమ్మార్వో దశరథ్, జిల్లా పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కల్హేర్: దేవునిపల్లిలో ఆర్వోఆర్ పరిశీలనలు నిర్వహించిన రేవెన్యూ శాఖ. గిర్దావర్ మల్లేష్



**కల్హే ర్. 10.జూన్. ప్రజా జ్యోతి** కల్హేర్ మండలం దేవునిపల్లి గ్రామంలో రేవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆర్వోఆర్ (రికార్డు అఫ్ రైట్స్ భూమి హక్కుల రికార్డ్) పరిశీలనలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్థుల భూముల యాజమాన్య వివరాలు, సర్వే నంబర్లు, పట్టాదారుల పేర్లను అధికారులు పరిశీలించారు. గ్రామవాసులు తమ భూమి రికార్డులనుపరిశీలించి తప్పులుంటే సవరణల కోసముదరాఖస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో గిరిధవర్ మల్లేశం, హెడ్ కానిస్టేబుల్ (ఏ. ఎస్. ఐ) మరియు సర్వేయర్ పాల్గొన్నారు. అధికారులు చెప్పిన ప్రకారం, ఈ పరిశీలనల ద్వారా భూరికార్డుల్లో పారదర్శకత పెరుగుతుందని, భూ హక్కుల నమోదు సరిచేయబడతాయని చెప్పారు. గ్రామస్థుల సమస్యలు గుర్తించడం, ఖరారు వివరాలలో తప్పులని నివారించడం కోసం ఇంకా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## కల్హేర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం

**హెచ్ఎస్వీ టీకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జేబా శాహెమిన్.**



**కల్హే ర్. 10.,జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ శజేబా శామీమ్ మాట్లాడుతూ 14-15 సంవత్సరాల వయసులో ఉన్న బాలికలలో హెచ్‌పీవీ టీకా కీలకమన్నారు. డాక్టర్ శాహెమిన్ చెప్పారు, ఈ టీకా రోగ నిరోధక శక్తిని పెంచి మనశ్శరీరంలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల రాకాన్ని తగ్గించదగినదని పరిశోధనలు చూపిస్తున్నాయని తెలిపారు. అందుకే 14--15 సంవత్సరాల ఉన్న అన్ని బాలికలూ సమయానికి ఈ టీకా తప్పనిసరిగా పొందాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు, ఆశా. ఏ. ఎన్. ఏం.తల్లిదండ్రులు మరియు యువ తకు టీకాల ప్రయోజనాల గురించి వివరించారు. డాక్టర్ జేబా శాహెమిన్ రెగ్యులర్ వైద్య తనఖీ , వెక్సినేషన్ శెడ్యూలు పాటించడంతో పాటు సందేహాలుంటే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించమని ప్రతి ఒక్క యువతి తెలుసుకొని సంప్రదించగలరని తెలిపారు.

## ఖానాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్. పవన్ కుమార్ బదిలీ సందర్భంగా సన్మానించారు.

మాజీ ఎమ్మెల్యే నారాయణఖేడ్ నియోజకవర్గ
మాజీ శాసనసభ్యుడు విజయపాల్ రెడ్డి



**కల్హే ర్. 10.జూన్. ప్రజా జ్యోతి** మాజీ విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ, పవన్ కుమార్ గత ఏడు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో ప్రజలకు అంకితభావంతో సేవలు అందించడం ప్రశంసనీయమని గుర్తుచేశారు. గ్రామాభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, అలాగే స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన నియమిత సేవలను కొనియాడారు. పంచాయతీ కార్యకలాపాలతో పాటు పవన్ కుమార్ ప్రజాస్వామ్య ప్రక్రియను మిళితాత్మకంగా నడిపినట్లు, ప్రజలతో సేద్య సంభాషణలు నిర్వహించి సమస్యలను వేగంగా పరిష్కరించడంలో కీలక పాత్ర పోశారని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో కొత్త కార్యదర్శి అరవింద్ కుమార్‌ను సాదరంగా స్వాగతించారు. విజయపాల్ రెడ్డి వారిని పంచాయతీ కార్యాలయంలో సమకూర్చి గ్రామ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని, ప్రజలతో శ్రద్ధగా సంబంధాలు పెంచుకోవాలని సూచించారు. బదిలీ వేళ సమావేశంలో గ్రామ ప్రముఖులు, పంచాయతీ సభ్యులు, స్థానిక ప్రజలు హాజరై పవన్ కుమార్కు శుభాకాంక్షలు తెలిపారు మరియు అరవింద్ కుమార్‌కు విజయాకాంక్షలు తెలియజేశారు.

## వికలాంగుడికి రూ.50 వేల సబ్సిడీ చెక్కు అందజేత



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 10:** డిసెబుల్ వెల్ఫేర్ ఈఆర్ఎస్ పథకం ద్వారా మంజూరైన రూ.50 వేల సబ్సిడీ చెక్కును 12వ వార్డు కౌన్సిలర్ షారుక్ ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి లబ్ధిదారుడు షైక్ ముదస్సిర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాటాడుతూ..ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ సహకారంతో వికలాంగుడైన షైక్ ముదస్సిర్‌కు మెడికల్ వ్యాపారం నిర్వహించేందుకు రూ.50 వేల సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా వికలాంగులకు ఆర్థికంగా అండగా నిలుస్తూ స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సహాయం ద్వారా ముదస్సిర్ తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# సెన్సార్ బోర్డులో గీతం అధ్యాపకురాలుకి చోటు

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మైథిలి మారట్ అనూప్‌ను కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) హైదరాబాద్ ప్రాంతీయ సలహా మండలి సభ్యురాలిగా నియమించింది. ఈ మేరకు సీబీఎఫ్‌సీ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి డాక్టర్ రాహుల్ గౌలికర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. మూడు సంవత్సరాలు కాలపరిమితితో డాక్టర్ మైథిలి సలహా మండలిలో సేవలందించనున్నారు. చలనచిత్రాల ధ్రువీకరణ ప్రక్రియలో సలహాలు, సూచనలు అందించే కీలక బాధ్యతలను ఆమె నిర్వర్తించనున్నారు. డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ప్రముఖ ప్రదర్శన కళాకారిణి, విద్యావేత్త, పరిశోధకురాలిగా విశేష గుర్తింపు పొందారు. రెండు దశాబ్దాలకు పైగా భారతీయ శాస్త్రీయ నృత్యానికి, ముఖ్యంగా మోహినియాట్టం కళారూపానికి సేవలందిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్), దూరదర్శన్ ప్యానెల్ సభ్యురాలిగా కూడా కొనసాగుతున్నారు.ఆమె కళారంగంలో అనేక ప్రశంసలు అందుకున్న ఏకపాత్రాభినయ ప్రదర్శనలు, నృత్య చిత్రాలు, 'ప్రేమ్ రాక్స్ రస', 'పూతప్పాట్టు', 'దుశాల' వంటి నాటకాలలో ప్రధాన పాత్రలు పోషించారు. ప్రదర్శన కళలకు చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలంగాణ సంగీత నాటక అకాడమీ ప్రతిష్ఠాత్మక 'రుక్మిణి దేవి అరుండేల్ అవార్డు--2025'తో సత్కరించింది. విద్యా రంగంలోనూ ఆమె విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఐఐటీ బొంబాయి నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన ఆమె ప్రస్తుతం గీతం విశ్వవిద్యాలయంలో బోధన, పరిశోధన, సృజనాత్మక



అధ్యయన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. రచయిత్రిగానూ పేరుపొందిన ఆమె నృత్యం, నాటకం, సాంస్కృతిక అధ్యయనాలకు సంబంధించిన అనేక పరిశోధనా రచనలు చేశారు.డాక్టర్ మైథిలి నియామకంపై గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు, ఆతిథ్య విభాగం--క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం విశ్వవిద్యాలయానికి, విద్యా సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.

# అర్హులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుంటే.. పోరాటం తథ్యం!

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి హెల్త్ కార్డును ప్రకటించాలి

## ఈ నెలాఖరులో జిల్లా యూనియన్ మహాసభ

## టీయూడబ్ల్యూజే(ఐజేయు) తీర్మానం

**అల్లాదుర్గం జూన్ 10 (ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా లో మిగిలిన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే-ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం నాడు సంగారెడ్డిలో యూనియన్ జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కె ఫైజల్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సిద్ధన్న పాటిల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా విభాగం అధ్యక్షుడు అనిల్ కుమార్, ఆందోల్ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూమయ్య, రాష్ట్ర సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యులు మునిపల్లి యాదగిరి ఈ సమావేశానికి హాజరయ్యారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల సమస్యపై, హెల్త్ కార్డుల అంశంపై చర్చించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించాలని తీర్మానించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా హెల్త్ కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 252 ప్రకారం ఆక్రిడిటేషన్ కార్డుల జారీలో చాలా ఆలస్యం అవుతుందని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. అయినప్పటికీ తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైసల్ అహ్మద్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అనేకసార్లు విన్నవించడం జరిగిందని చెప్పారు.దీని ఫలితంగానే అనేక సవరణలు వచ్చాయని, దానివల్లనే చాలామందికి అక్రిడేషన్ కార్డులు జారీ



అయ్యాయని వివరించారు. మిగిలిన వారికి కూడా ఎలాంటి కొర్రీలు వేయకుండా తక్షణమే కార్డు మంజూరు చేయాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. తమ సంఘానికి పోరాటం కొత్త కాదని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం గా టీయూడబ్ల్యూజే ఉన్నదని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నప్పటికీ జర్నలిస్టుల సంక్షేమమే తమ సంఘం ధ్యేయమని ఆయన చెప్పారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ నెలాఖరులో జిల్లా మహాసభను నిర్వహిస్తామని, జిల్లా కమిటీని ఎన్నుకుంటామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ తెలిపారు. యూనియన్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ సూచించారు. ఇతర ముఖ్య నేతలు అక్రమ్ పటేల్, మసూద్ ఖాన్, శ్రీనాథ్, బాసిత్, అన్వర్ హుస్సేన్, హాజీ, మినాజ్, సిద్ధిక్, విష్ణు వర్ధన్, జోగిపేట భూమన్న, యాదగిరి, అబ్దుల్ మతిన్, విల్సన్, అంజయ్య ,సంగమేశ్ వెంకటేష్ గౌడ్ సిద్దు, రమేష్ గౌడ్, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నీట్ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: అడిషనల్ కలెక్టర్ పాండు










**ప్రజా జ్యోతి ప్రతినిధి:** సంగారెడ్డి, జూన్ 10:-జిల్లాలో నిర్వహించనున్న నీట్ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ పాండు ఆదేశించారు. జూన్ 21న మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్ష ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,924 మంది అభ్యర్థులు నీట్ పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.
పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్-144 అమలు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, సీసీ కెమెరాల పనితీరు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, ఫర్నిచర్, లైటింగ్ తదితర ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండేలా చూడాలని సూచించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్ష నిర్వహించే రోజు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను తాత్కాలికంగా మూసివేయించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ అధికారులు అవసరమైన మేరకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రాథమిక వైద్య సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నీట్ వంటి అత్యంత ప్రాధాన్యత కలిగిన జాతీయ స్థాయి పరీక్షను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోందని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన మార్గదర్శకాలను పూర్తిగా చదివి, హాల్ టికెట్‌లో పేర్కొన్న సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అమలులో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిషేధిత వస్తువులు తీసుకురావద్దని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారి (ఎన్‌టిఏ) భారతీదేవి , జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ , వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు శాఖ, ఆర్టీసీ, విద్యుత్, పోస్టల్ , రెవెన్యూ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో 'అంతర్జాతీయ' సాంకేతిక సదస్సు

**6+, వైర్లెస్ రంగాలపై 18 దేశాల నిపుణుల మేధోమథనం**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ సమీపంలోని బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ప్రతిష్ఠాత్మక 5వ అంతర్జాతీయ వామ్స్-2026 సదస్సు బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును అమెరికా 'లింట్రిస్' సంస్థ చీఫ్ ఇంజనీర్ ఫిల్ వెనిజియా, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే, సదస్సు జనరల్ చైర్మన్ డా.బి.ఆర్.సంజీవరెడ్డి మాట్లాడుతూ.. 6+ సాంకేతికత, భవిష్యత్ యాంటెన్నా వ్యవస్థలపై చర్చించేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ సహా 18 దేశాల ప్రతినిధులతో పాటు దేశంలోని ఐఐటీలు, ఐఐఎస్సీ బెంగళూరుకు చెందిన శాస్త్రవేత్తలు హాజరయ్యారని తెలిపారు. సదస్సుకు అందిన 1,059 సాంకేతిక పరిశోధనా పత్రాల్లో.. కఠిన సమీక్షల అనంతరం 753 పత్రాలను ప్రజెంటేషన్లకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు అంతర్జాతీయ విద్యావేత్తలు, కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో పలు అభివృద్ధి పనుల పై చర్చ



**అల్లాదుర్గం జూన్ 10 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో సర్పంచ్ గంధాలి రవి కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎల్పిఓ సురేష్ బాబు హాజరయ్యారు.గ్రామంలో నెలకొని ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసమే ప్రభుత్వం 99 రోజుల ప్రగతి ప్రణాళిక అమలు చేస్తుందని, ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చూడాలని సూచించారు.. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేష్, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, పోచయ్య, శ్రీకాంత్ సాయిలు బేతయ్య, రాములు నాయక్ ,సరస్వతి, స్వప్న, నాయకులు రామ గౌడ్, బేతయ్య ,వెంకట్ ,సాయి బాబా ,రాములు ,దుర్గయ్య, విపిఓ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# జంబ్గి(కే) గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణ



**రాయికోడ్ జూన్ 10 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని జంబ్గి(కే) గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభను గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని కోరారు.గ్రామసభలో గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ప్రజా సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ దేవయ్య, ఎస్సై చైతన్య కిరణ్, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి అనుమతులపై పంచాయతీ రికార్డుల పరిశీలన

**మల్కాపూర్ పంచాయతీ ఆకస్మిక తనిఖీ..**
**పరిశీలించిన నివేదిక కలెక్టర్ కు అందజేస్తాం.**
**సబ్ కలెక్టర్ ఉమా హారతి.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ మల్కాపూర్‌లో ఇంటి అనుమతులకు సంబంధించి ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై సబ్ కలెక్టర్ ఉమాహారతి బుధవారం విచారణ నిర్వహించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి నిర్మాణ అనుమతికి సంబంధించి గతంలో గ్రామపంచాయతీకి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నప్పటికీ సరైన అనుమతులు ఇవ్వలేదని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో సబ్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు కలిసి మల్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుని రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీలో ఇంటి నిర్మాణ అనుమతులు, ఆన్‌లైన్ నమోదు వివరాలు, సంబంధిత దస్త్రాలను తనిఖీ చేసి ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సమగ్ర విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమాహారతి మాట్లాడుతూ, ఫిర్యాదులో ఉన్న అంశాలను రికార్డులు, ఆన్‌లైన్ డేటా ఆధారంగా పరిశీలించామని, పూర్తి స్థాయి నివేదికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీలో అనుమతుల జారీ ప్రక్రియ నిబంధనల మేరకు జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించినట్లు వెల్లడించారు. అదే సమయంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుల బృందం సబ్ కలెక్టర్‌ను కలిసి ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు వాస్తవాలకు విరుద్ధమని పేర్కొంటూ తమ వాదనలు వినిపించారు. ఇంటి నిర్మాణ అనుమతులకు సంబంధించిన అన్ని ప్రక్రియలు నిబంధనల ప్రకారమే జరిగాయని, అందుకు సంబంధించిన ఆధారాలను సబ్ కలెక్టర్‌కు సమర్పించినట్లు తెలిపారు.ఎ గ్రామంలో అనుమతులు లేకుండానే ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు కేటాయించడం, సంబంధిత అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరపాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. విచారణలో డీపీఓ మల్లారెడ్డి, డీఎల్పీఓ అనిత, ఎంపీడీఓ సౌమ్యశ్రీ, ఎంపీవో మహేందర్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కంది సెంట్రల్ జైలులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సౌజన్య ఆకస్మిక తనిఖీ




**సంగారెడ్డి(ప్రజా జ్యోతి) జూన్ 10:** సంగారెడ్డి జిల్లా కందిలోని సెంట్రల్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. సౌజన్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో ఈ తనిఖీలు నిర్వహించారు. జైలులోని బ్యారక్‌లు, ఖైదీల గదులు, వంటగది మరియు ప్రాంగణాన్ని ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలతో న్యాయమూర్తి నేరుగా మాట్లాడారు. జైల్లో అందుతున్న భోజన వసతులు, ఇతర సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వారికి కావలసిన అన్ని అవసరాలను సకాలంలో అందించాలని జైలు సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఖైదీలకు సమయానికి బెయిళ్లు వస్తున్నాయా ములాఖత్ సౌకర్యం సజావుగా సాగుతుందా లేదా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.?నిరుపేద, అర్హులైన ఖైదీల కేసుల పరిష్కారానికి మరియు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా ప్రభుత్వ న్యాయవాదిని (లీగల్ ఎయిడ్) నియమిస్తామని ఖైదీలకు భరోసా ఇచ్చారు. ఖైదీల కోసం ఉపయోగించే వంట వస్తువులు, బియ్యం, కూరగాయల నిల్వ గదులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. జైలు ప్రాంగణంలో నడుస్తున్న 'లీగల్ ఎయిడ్ క్లినిక్' పనితీరును కూడా న్యాయమూర్తి ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్యతో పాటు జైలర్ సత్తయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సుధీర్ కుమార్ మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

**మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్**



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 10:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగముగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా బుధవారం నాడు మెదక్ పట్టణంలోని వార్డు నెంబర్లు 06,14,15,19,23,27,29 ఒ 32 వార్డులలో వార్డు సభలు సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ చేపట్టుచు న్న వివిధ కార్యక్రమాలు అనగా ఘణ వ్యర్థ పదార్థాల నిర్వహణ, ఇంటి వద్ద మరియు వివిధ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు, మురికి కాలువలను పూడిక తీయుట మరియు మురికి కాలువల శుభ్రత, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేపట్టనున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు త్రాగునీటి సరఫరా అందించుట వంటి అంశాలపై సమావేశంలో చర్చించినట్టు పేర్కొన్నారు.వివిధ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూచుట, పట్టణంలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించుట, రోడ్లను మరియు వీధి దీపాలను మెయింటెనెన్స్ చేయుట, మొక్కలు నాటుట, పర్యావరణ పరిరక్షణ గురించి తీసుకోనున్న చర్యలు, వరదలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు మరియు మున్సిపాలిటీ నుండి చేపట్టనున్న వివిధ ఇతర కార్యక్రమాల గురించి వార్డు సభలలో ప్రజలకు వివరించి నట్టు తెలిపారు . ప్రజలు వార్డులలో గల వివిధ సమస్యల గురించి తెలిపారు . ఈ వార్డు సభలకు చైర్ పర్సన్ శ్రీమతి. కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ వై నవీన్ , సంబంధిత వార్డుల వార్డు అధికారులు మరియు మున్సిపల్ ఇతర సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్ లబ్ధిదారులకు ఈకేవైసీ చేయించిన సర్పంచ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 10:** శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలో వికలాంగుల పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో గ్రామంలో ఈకేవైసీ చేయించిన గ్రామ సర్పంచ్ మమత నర్సింలు,ఈ సందర్భంగా సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు మాట్లాడుతూ,,అర్హులైన వికలాంగులందరికీ బయోమెట్రిక్, ఆధార్ లింక్ ద్వారా ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయించామని తెలిపారు.దీంతో పెన్షన్ నిలిచిపోయే అవకాశం లేకుండా లబ్ధిదారులకు భరోసా కలిగింది. వారు అన్నారు ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతి అర్హుడికి అందాలనేదే తమ లక్ష్యమని చెప్పారు.ఈకేవైసీ పూర్తి చేయని వారు ఎవరైనా ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంతో వృద్ధులు,వికలాంగులు గ్రామ స్థులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ చొరవను అభినందించారు.

## దంతాన్‌పల్లిలో గ్రామసభ

**ప్రజల సమస్యలపై చర్చ,**
**సర్పంచ్ మమత నర్సింలు అధ్యక్షత**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 10:** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారంపై గ్రామసభ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు, ఉపసర్పంచ్ నిమ్మల రవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సభలో గ్రామ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వివిధ అంశాలపై చర్చించారు. సభకు స్పెషల్ ఆఫీసర్ పెంటగౌడ్,జీపీఓ నరేష్ హాజరై అధికారుల తరపున వివరణలు ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యురాలు,గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని రోడ్లు,తాగునీరు,పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రజలు తమ సూచనలు,ఫిర్యాదులు విన్నవించారు. సర్పంచ్ మమత నర్సింలు మాట్లాడుతూ,ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిగణలోకి తీసుకొని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సర్వతోముఖాభివృద్ధికి అందరి సహకారం అవసరమని ఉపసర్పంచ్ నిమ్మల రవి తెలిపారు. గ్రామసభ విజయవంతం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## దంతాన్‌పల్లిలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**-- సర్పంచ్ మమత నర్సింలు చొరవ,,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 10:** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలో ఎండల తీవ్రత నేపథ్యంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి తాపం నుంచి కూలీలకు కొంత ఉపశమనం కలిగించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న కార్మికుల కష్టాన్ని గుర్తిస్తూ,ప్రతి ఒక్కరికీ సర్పంచ్ స్వయంగా మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా మమత నర్సింలు మాట్లాడుతూ,ఎండాకాలంలో కూలీలు పడే శ్రమను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి చిన్న సాయం చేస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధిలో కూలీల పాత్ర కీలకమని,వారి ఆరోగ్యాన్ని కాపాడటం తమ బాధ్యత అని పేర్కొన్నారు. సర్పంచ్ చొరవను ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నిమ్మల రవి,పంచాయతీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# అజాగ్రత్తే ప్రమాదాలకు కారణం.. అప్రమత్తతే ప్రాణాలకు రక్షణ

**ప్రమాద రహిత మెదక్ లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' మహా ఉద్యమం**

**గ్రామసభ నుంచి రహదారి వరకు ప్రజల భద్రతే ప్రధాన అజెండా**

**రోడ్డు ప్రమాదాల్లో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదు -- అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్**

**ప్రజల భాగస్వామ్యంతోనే ప్రగతి సాధ్యం -- కలెక్టర్ ప్రతిమా సింగ్**

**హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాణరక్షకాలు -- ఎస్పీ శ్రీనివాసరావు**















**వెల్దుర్తి-మాసాయిపేట (ప్రజాజ్యోతి) జూన్ 10:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, పరిసరాల పరిశుభ్రత అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, పౌరులతో కలిసి భారీ రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించి, అనంతరం అవగాహన సదస్సు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పచ్చదనం, పారిశుధ్యం, చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, తగులబెట్టడం పూర్తిగా నివారించాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పైపులైన్ల మరమ్మత్తులు, నీటి ట్యాంకుల శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధి, ప్రజల భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. పోలీసు, రవాణా, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రమాద బాధితులను రక్షించి సహాయం చేసే వారిని రహవీర్ గా గుర్తించి గౌరవిస్తారని పేర్కొన్నారు. రహదారి భద్రత అంటే ప్రతి ఒక్కరి భద్రతేనని,రోడ్డు ప్రమాదాల్లో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి సంవత్సరం 7,500కు పైగా మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతుండగా, మెదక్ జిల్లాలో సగటున 250 మంది మరణిస్తున్నారని తెలిపారు. అజాగ్రత్త, నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించకపోవడం వల్లే అధికంగా ప్రాణనష్టం సంభవిస్తోందని తెలిపారు. విద్యాసంస్థలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు, వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు కళాబృందం పాటల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించగా, అధికారులు, విద్యార్థులు, పౌరులు కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, తూప్రాన్ ఆర్డీవో బావయ్య తదితరులు పాల్గొన్నారు.

# వన దుర్గమ్మ మహిమ అపారమైంది





**అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతో షాలతో జీవించాలి. అమ్మ సేవలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి..**

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 10:** వన దుర్గమ్మ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడు తూ.. ఏడుపాయల వన దుర్గమ్మ మహిమ అపారమైందని, అమ్మవారి ఆశీస్సులతో మెదక్ జిల్లా ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, కుటుంబాలు సంతోషంగా ఉండాలని,యువతకు మంచి భవిష్యత్తు కలగాలని, విద్యార్థులు విద్యా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని కోరుకున్నారు.రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, రాష్ట్ర సుభిక్షత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, అన్ని వర్గాల ప్రజలకు శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,పాపన్నపేట్ సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగన్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల.మల్లికార్జున్ గౌడ్,సర్పంచ్ లు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం





**రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్**

**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 10:** రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు.బుధవారం గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభ ఏర్పాటు చేశారు.ఫారెస్ట్, పోలీస్, అంగన్వాడి లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలపై సర్పంచ్ సంగమేశ్వర్ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో తడి పొడి చెత్త పారిశుధ్యం సమస్యలు లేకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చేసానని తెలిపారు.కొంతమంది తన ఎదుగుదలను చూసి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తే ఓర్వలేక తనపై అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదని హిత వు పలికారు. ఏదైనా సమస్య ఉంటే గ్రామసభ ఏర్పాటు చేశామని అందులో వారి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు గ్రామాలలో పెద్దమ్మ ఆలయం వద్ద డ్రైనేజ్ తాగునీరు సమస్య త్వరలో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. అటవీని ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సూచించారు. వ్యవసాయ కి సంబంధించిన సమస్యలు ఏఈఓ నిరోషా మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు సాగుచేసి నందుకు సబ్సిడీ ద్వారా విత్తనాలతో పాటు పరికరాలు అందించడం జరుగుతుందని సూచించారు. అలాగే ఎస్సై మోహినొద్దీన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలని సూచించారు డ్రంక్ డ డ్రైవ్ లో దొరికితే వారికి పదివేల జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు.వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తో పాటు కారులో సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నిరోషా, శారద, పంచాయతీ కార్యదర్శి ,వార్డు సభ్యులు ఉపసర్పంచ్ శ్రీశైలం పాల్గొన్నారు.

## శాతవాహన వ్యాపార వాణిజ్య నిర్వహణ కళాశాల నూతన ప్రిన్సిపల్ నియామకం

**కరీంనగర్ :** శాతవాహన విశ్వవిద్యాలయంలోని వ్యాపార, వాణిజ్య నిర్వహణ కళాశాల (కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్) కళాశాల నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ శ్రీరంగప్రసాద్ ను నియమిస్తూ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఆదేశాలు జారీ చేయగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ నియామక పత్రాలు అందజేయగా విసి సమక్షంలో అందుకున్నారు. డాక్టర్ రంగప్రసాద్ ప్రస్తుతము బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా ఐక్యూఏసి డైరెక్టర్గా పనిచేస్తున్నారు. ఇంతకుముందు ఆయన శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేశారు. అనేక కార్యశాల సదస్సులు బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో నిర్వహించి పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

## పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో థిమెటిక్ ట్రైబల్ యోగ

**పాడేరు :** ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో థిమెటిక్ ట్రైబల్ యోగ నేడు అనగా11వ తేది గురువారం ఉదయం 6 గంటలకు 500 మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిషాంతి . టి ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ రేపు నిర్వహించబోయే యోగా కార్యక్రమానికి పాడేరు ఐటిడిఏ పివిటిజి ఏపీవో వెంకటేశ్వరరావు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. యోగా కార్యక్రమంలో 500 మందికి తక్కువ కాకుండా పాల్గొనే విధంగా ఏర్పాట్లు చూడాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు యోగా కార్యక్రమంలో నిర్వాహకులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. యోగ కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలలో మౌలిక వసతులు ఏర్పాట్లు, మ్యాట్లు, యోగాసనాలు వేయడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ తాగునీటి సదుపాయం, అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. అందరూ విధిగా కామన్ యోగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. స్కూల్, కాలేజ్ విద్యార్థులు, ఎన్ సిసి , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, యూవత పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.ప్రజాప్రతినిధులు , ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలన్నారు.

## ఊరూరా ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ సలహాదారు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూర ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బర్త్ డే కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.మానకొండూర్ లో...మానకొండూర్ మండల కేంద్రంలోనే కాకుండా కొండపలకల, గంగిపల్లి,వన్నారం, గట్టుదుద్దెనపల్లి,చెంజర్ల, ,నిజాయితీ గూడెం, పెద్దూరుపల్లి,ఖాదరగూడెం ,వన్నారం, రంగపేట, కెల్లేడు, మద్దికుంట, వేగురవెల్లి, ఊటూరు,పచ్చునూరు,వెల్డి, సదాశివపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేశారు.బాణసంచా కాల్చారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, ఏఎంసీ,సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

**ఏడుపాయల అమ్మవారి సన్నిధిలో ఘనంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు..**

**భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు..**

**గజమాలలతో ఘన సన్మానం.. అభిమానుల హర్షధ్వానాలు..**

**ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన తిరుపతిరెడ్డి..**

**ప్రజాసేవలో ముందుండే నాయకుడిగా కొనియాడిన పలువురు నేతలు..**

**కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలోనే.....**

**కెసిఆర్ ను మళ్లీ సీఎం గా చూసే వరకు పోరాటం ఆగదు**

**నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి**









**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 10:** జనహృదయనేత నియోజకవర్గ ఇంచార్జి అధినేత మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు బుదవారం శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానంలో కూతుళ్లు ప్రియాంక రెడ్డి, సౌమ్య రెడ్డి లు అమ్మ వారికీ బోనాలను సమర్పించి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం కంఠరెడ్డి. తిరుపతిరెడ్డితో భారీ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, గజమాలలు వేసి ఘనంగా సన్మానిం చగా, అభిమానులు హర్షధ్వానాలతో జన్మదినో త్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియా డారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ అందరి అభిమానాన్ని చూరగొంటున్న నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆశీస్సులతో తిరుపతిరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, పార్టీకి మరింత సేవ చేసే అవకాశం కలగాలని కోరారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కంఠరెడ్డి తిరుపతిరెడ్డికి పుష్పగు చ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఏడుపాయల క్షేత్రం పండుగ వాతావరణాన్ని తలపించింది.

**కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలోనే.....**

కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. నా జన్మదినం సందర్భంగా ప్రేమాభిమానాలతో విచ్చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నాపై మీరు చూపిస్తున్న ఆదరణ, విశ్వాసం, అభిమానాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. నా బర్త్‌డే వేడుకలకు ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ప్రజలను చూస్తుంటే నా బాధ్యత మరింత పెరిగినట్లు అనిపిస్తోంది. నాకు ఎలాంటి హోదా లేదు, పదవి లేదు. అయినప్పటికీ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉన్నాను. గత 15 సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నాను. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ సేవ చేయడమే నా లక్ష్యం. నేను చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎప్పటికీ ఆగవు. మా ట్రస్ట్ ద్వారా పేదలకు, నిరుపేదలకు, విద్యార్థులకు, అవసరమైన వారికి అండగా నిలుస్తూ సేవలను కొనసాగిస్తున్నాం. కంటారెడ్డి ప్రాణం ఉన్నంత వరకు ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి. ప్రజలకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో ముందుండి పనిచేస్తాను. మీ ప్రేమ, ఆదరణ, అభిమానాన్ని చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. రాజకీయాల్లో నాకు బలం పదవులు కాదు, ప్రజల ప్రేమ. అదే నాకు ముందుకు సాగే ధైర్యాన్ని ఇస్తోంది. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నాను. అలాగే బిఆర్ ఎస్ అధినేత కెసిఆర్, మాజీ మంత్రులు కేటీర్,హరీష్ రావు ఆశీస్సులు కూడా నాకు ఉన్నాయి. వారి మార్గదర్శకత్వంలో ప్రజల కోసం మరింత కష్టపడి పనిచేస్తాను. కొంతమంది కావాలనే అసత్య ఆరోపణలు చేస్తూ, రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసులు పెడుతున్నారు. కానీ అలాంటి వాటికి భయపడేది లేదు. నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న వారిని ఎవరూ అడ్డుకోలేరు. ప్రజల ఆశీస్సులు, అమ్మవారి కరుణ ఉన్నంత వరకు నా ప్రయాణం ఆగదు. రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా మరింత ఎత్తులో ఎగరాలి. తెలంగాణ అభివృద్ధి కోసం మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి. మా ప్రభుత్వం...ఏర్పడితే ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో మరోసారి చూపిస్తాం. రైతులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే మా లక్ష్యం. కెసిఆర్ ని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తాం. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తాం. అమ్మవారి సాక్షిగా చెబుతున్నా ను. కెసిఆర్ ని మరోసారి ముఖ్యమంత్రిని చేసే వరకు మెదక్ నేలని విడిచిపెట్ట ను. ప్రజల ఆశయాల సాధన కోసం, పార్టీ విజయానికి, తెలంగాణ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. ప్రజల ప్రేమ, ఆశీస్సులే నాకు బలం. మీ అందరి సహకారంతో ముందుకు సాగుతూ ప్రజాసేవనే నా జీవిత ధ్యేయంగా కొనసాగిస్తానని కంటారెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేశారు.